

## రచయితల మహాసభలకు ఆహ్వానం

**ప్రజాశక్తి - కడప అర్బన్**

వైఎస్ఆర్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, రచయితల సంఘం కార్యదర్శితో శనివారం కడప స్టేట్ గెస్ట్ హౌస్‌లో భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుని గౌరవపూర్వకంగా కలిశారు. 2026లో రాష్ట్రస్థాయిలో జరిగే రచయితల మహాసభలకు ఆహ్వానించి చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ వెంకయ్య నాయుడు మహాసభలకు తప్పకుండా వస్తానని చెప్పారని పేర్కొన్నారు. ఆయన వైఎస్ఆర్ కడప జిల్లాలో జరిగే సాహిత్య కార్యక్రమాలను గురించి అడిగి తెలుసుకున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం సంయుక్త కార్యదర్శి డాక్టర్ పొదిలి నాగరాజు, కార్యవర్గ సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య, డాక్టర్ పెద్దిరెడ్డి నీలవేణి, వెల్లాల వెంకటేశ్వరాచారి,డాక్టర్ కోడూరు స్వతంత్ర బాబు, విష్ణు ప్రియా హోటల్స్ అధినేత టంగుటూరి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# గురుకులానికి డిప్యూటేషన్ గురువులే దిక్కు



మైదుకూరు గురుకుల బాలుర పాఠశాల


అపరిశుభ్రంగా మరుగుదొడ్లు

- **అందుబాటులో లేని హిందీ, ఎఎన్ఎం, పిఇటి సిబ్బంది**
- **తొమ్మిదేళ్లుగా అద్దె భవనానికే పరిమితం**
- **ఒకే గదిలో రెండు తరగతుల నిర్వహణ**
- **అరకొర వసతులతో అవస్థలు పడుతున్న విద్యార్థులు**

**ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)**

మైదుకూరు పట్టణంలోని బద్వేల్ రోడ్డులో ఉన్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల తరగతి గదులు, వసతి, ఆట స్థల ప్రాంతం ఏమాత్రం అనువుగా లేదు. దీనికి తోడు ఇక్కడ పనిచేస్తున్న గురువులు పూర్తిగా డిప్యుటేషన్‌పై ఇతర ప్రాంతాల నుంచి వచ్చి పనిచేస్తున్న వారే. మూడవ తరగతి నుంచి 10వ తరగతి వరకు 130 మంది విద్యార్థులున్న ఈ గురుకుల పాఠశాలలో ఐదుగురు డిప్యూటేషన్‌పై ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారు. భౌతిక శాస్త్రం, హిందీ సబ్జెక్టులకు ఉపాధ్యాయులు అందుబాటులో లేరు. ఆరోగ్య పరిరక్షణకు ఎఎన్ఎం, వ్యాయామానికి పిఇటి సిబ్బంది అందుబాటులో లేరు. స్థానికంగా ప్రయివేట్ సిబ్బందితో కాలం వెలిబుచ్చుతున్నారు.హిందీకి పోరుమామిళ్ల పాఠశాల నుంచి వారంలో ఒక రోజు వచ్చే ఉపాధ్యాయురాలే దిక్కు. 3 నుంచి 10వ తరగతి వరకు 8 తరగతుల విద్యార్థులున్న పాఠశాలలో కేవలం 6 తరగతి గదులు మాత్రమే అందు బాటులో ఉన్నాయి. ఇవి కూడా మూడు గదులు పక్కా భవనం, కాగా మూడు గదులు రేకులతో నిర్మించిన సాధారణ గదులు. సిబ్బంది, గదుల కొరతతో నిత్యం రెండు తరగతులను కలిపి విద్యార్థులను కూర్చోబెడుతున్నారు. వసతి, సిబ్బంది సరిగా లేకపోవడంతో ప్రతి సంవత్సరమూ విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తుంది.రెండేళ్ల కిందట 230 మంది ఉన్న విద్యార్థులు నేడు 120 కి పరిమితం అయ్యారు. జిల్లాలో ఏడు ప్రాంతాల్లో ఇలాంటి గిరిజన సంక్షేమ పాఠశాలలు అందుబాటులోన్నాయి. అందులో మైదుకూరు పాఠశాల ఒకటి. మైదుకూరులో పాఠశాలను ఏర్పాటు చేసి తొమ్మిదేళ్లయినా సొంత భవనాన్ని నిర్మించలేదు. మైదుకూరులో పాఠశాల ఏర్పడక ముందు బ్రహ్మంగారి మఠంలో నిర్వహించేవారు. అక్కడ నుండి మైదుకూరు లోని బద్వేల్ రోడ్డులోని ఒక ప్రయివేట్ భవనంలో పాఠశాలను నిర్వహిస్తున్నారు. జి.వి. సత్రం ప్రాంతంలో నూతన శాశ్వత భవనాలు ఏర్పాటు చేసేందుకు స్థల సేకరణ చేశారు. ఏళ్లు గడుస్తున్నా స్థలం అప్పగింత, పనుల ప్రారంభానికి నోచు కోలేదు. విద్యా ర్థులు బసచేసే గదులు అందరికీ సరిపడే విధంగా పూర్తి స్థాయి లో అందుబాటులో లేవు. మరుగుదొడ్లు కూడా నామ మాత్రంగా అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులకు సరిపడే సంఖ్యలో లేవు. దీంతో నిత్యం 40మంది విద్యార్థులు గ్రౌండ్‌కు వెళ్తున్నారు. 80మంది మాత్రమే పాఠశాలకు వస్తున్నారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సం బంధిత అధికారులు పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాల్సిన పరిస్థితి ఎంతైనా ఉంది. తొమ్మిదేళ్లుగా ప్రిన్సిపల్‌ను మాత్రమే నియమించి మిగిలిన వారిని డిప్యూటేషన్‌పై వచ్చిన ఇతర పాఠశాలల సిబ్బందితోనే నెట్టుకువస్తున్నారు. కంప్యూటర్ సిబ్బంది, అటెండర్లను కూడా నియమించలేదు. ఇప్పటికైనా పూర్తి స్థాయిలో రెగ్యులర్ సిబ్బందిని నియమించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


అధ్వానంగా ఉన్న పాఠశాల తరగతి గదులు

**ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయాం..**

పాఠశాల సమస్యలను, సిబ్బంది నియామకం చేపట్టాలని కోరాం. బడ్జెట్ విడుదల కాగానే నియామకాలు చేపడతామని హామీ ఇచ్చారు. నిధులు మంజూరు కాగానే నూతన భవనాలను జి.వి. సత్రం వద్ద ప్రారంభిస్తారు. అద్దె భవనంలో ఉన్న వసతులతో కొనసాగిస్తున్నాం. హిందీ సబ్జెక్ట్ విషయంలో మాత్రం ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఎఎన్ఎం ఆరోగ్య శాఖ నుంచి వచ్చి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు.

**- రాజశేఖర్, ప్రిన్సిపల్, గిరిజన గురుకుల పాఠశాల, మైదుకూరు.**

# యువత దేశ సమైక్యతను కాపాడాలి

### మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**ప్రజాశక్తి- కడప అర్బన్**

దేశ సమైక్యతను, సంస్కృతిని, విలువలను యువత కాపాడాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా శనివారం యోగివేమన విశ్వవిద్యాలయంలోని నూతన పరిపాలనా భవనం అన్నమయ్య సెనేట్ హాలులో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవ వేడుక సభలో ప్రసంగించారు. విద్యార్థులకు భారత ఔన్నత్యం, రాష్ట్ర గొప్పదనం, తెలుగు భాషా తీయదనం, జిల్లా కళా సాహిత్య విశిష్టతను వివరించారు. దేశ సమైఖ్యతకు, అభివృద్ధికి, దేశ విలువలను కాపాడడంలో నేటి యువత కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. సహజ వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఆరోగ్యకరమైన జీవితాన్ని ఆస్వాదించాలని తెలిపారు. విద్యా వికాసంతో పాటు యోగా, క్రీడలు, కళలు, సాహిత్యం, మానసిక వికాసంపై దృష్టి సారిం చాలని చెప్పారు. మన కట్టుబొట్టు, సంస్కృతి సంప్రదాయాలు, వేషభాషలు, యాసను కాపాడుకోవడం ముఖ్యమని పేర్కొ న్నారు. అందం, చందం, హుందాతనం అన్నీ అవసరమే, వాటితో పాటు మాట తీరు, మర్యాద మనన్నలు, పెద్దలంటే గౌరవం, ఆరోగ్యకరమైన భారతీయ ఆహారపు అలవాట్లను అవలంభించాలని తెలిపారు.


మాట్లాడుతున్న వెంకయ్యనాయుడు

కుటుంబ వ్యవస్థను పటిష్టం చేయాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు కొంత సమయాన్ని కేటాయించాలని పేర్కొన్నారు. ప్రేమనుబంధాలను బలపరుచుకోవాలని, అనురాగం పెంపొందించాలని తెలిపారు. సమాజంలో స్నేహ భావాన్ని పెంపొందించాలని చెప్పారు. ఈర్ష్యా ద్వేషాలను పక్కన పెట్టి ఆప్యాయత, అనురాగాలను పెంపొందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ డాక్టర్ శ్రీధర్, వైవీయూ విసి రాజశేఖర్, రిజిస్ట్రార్ పద్మ, డిఆర్ఒవిశ్వేశ్వర నాయుడు, కడప ఆర్‌డిఒ జాన్ ఇర్విన్, యూనివర్సిటీ ఆచార్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెన్షన్, శనగల నగదుతో ఉడాయించిన ఆర్ఎస్‌కె అసిస్టెంట్

**- రూ.15 లక్షలతో పరార్**

**ప్రజాశక్తి - సింహాద్రిపురం**

మండలంలోని అంకాలమ్మ గూడూరు రైతు సేవా కేంద్రం అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి దాదాపు రూ 15 లక్షలతో పరారయ్యారు. శనివారం పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేయలేదు. అంకాలమ్మ గూడూరు సచివాలయ పరిధిలో రాయితీ శనగలకు సంబంధించి 124 క్వింటాళ్లకు రైతులు చెల్లించిన నగదు రూ. 7.24 లక్షలు ఏపి సీడ్స్‌కు చెల్లించలేదు. శుక్రవారం సాయంత్రానికి నగదు చెల్లించాల్సి ఉండగా శనివారం ఉదయం నుంచి ఫోన్ స్విచ్ ఆఫ్‌తో పాటు ప్రవీణ్ కుమార్‌రెడ్డి అందుబాటులో లేరు. దీంతోపాటు ఎరువులకు సంబంధించి నగదు రైతుల వద్ద నుంచి తీసుకున్నట్లు తెలిసింది. ఈ మొత్తంతో పాటు ప్రభుత్వం ఇస్తున్న ఎన్టీఆర్ సామాజిక పింఛన్లకు సంబంధించి మరో రూ 6.25 లక్షలతో పరారయ్యారు. ఎంపిడిఒ శ్రీనివాస్‌రెడ్డి స్పందిస్తూ రైతు సేవాకేంద్రం అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్‌రెడ్డి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి పరారైన విషయం వాస్తవమే అన్నారు. ఎపి సీడ్స్‌కు నగదు చెల్లించలేదని ఇన్‌ఛార్జి ఎఒ రామాం జనేయరెడ్డి స్పష్టం చేశారు.

## విద్యార్థినిపై అనుచిత ప్రవర్తన

**- వ్యక్తిపై కేసు నమోదు - ఆలస్యంగా వెలుగులోకి**

**ప్రజాశక్తి-కలసపాడు :** కలసపాడులోని ఒక పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిని మారే శ్రీను అనే వ్యక్తి అనుచితంగా ప్రవర్తించాడు. ఈవిషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాలు.. గురువారం సాయంత్రం విద్యార్థిని తన తల్లితో పాటు సొంత పనిమీద కలసపాడుకు వచ్చింది. పని ముగించుకొని తిరిగి తమ స్వగ్రామానికి వెళ్లే సమయంలో అదే గ్రామానికి చెందిన మారే శ్రీనువ్యక్తి తన ఎక్సెల్ బైకుపై విద్యార్థినిని ఎక్కించుకున్నాడు. మార్గమధ్యలో బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో ఈ విషయం తన తల్లితో చెప్పింది. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు శనివారం కలసపాడు ఎస్ఐ తిమోతి కేసు నమోదు చేశారు. ఎవరైనా మహిళలు, బాలికల పట్ల పట్ల పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## హోంగార్డుల సంక్షేమానికి ప్రాధాన్యత

**ప్రజాశక్తి - కడప అర్బన్ :** హోంగార్డుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని హోంగార్డ్స్ యూనిట్ కమాండెంట్ ఎం.మహేష్ కుమార్ తెలిపారు. శనివారం ఎస్‌పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు హోమ్‌గార్డ్స్ కమాండెంట్ యూనిట్ల పరిశీలన నిమిత్తం జిల్లాకు విచ్చేశారు. ఉమేష్ చంద్ర కల్యాణమండపంలో హోంగార్డులకు దర్బార్ పెరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ హోంగార్డ్ సంక్షేమానికి ఎస్‌పి ఎంతగానో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ దురలవాట్లకు దూరంగా ఉండి క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్సు ఉండటం వల్ల వచ్చే ఉపయోగాలు, డ్రైవింగ్ లైసెన్సు లేకపోతే వచ్చే నష్టాలను తెలియజేశారు. ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పాలసీలు తప్పకుండా రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు. హోంగార్డులు పోలీసు వారితో సమానంగా ట్రాఫిక్ రెగ్యులేషన్, నేరాలను అరికట్టడంలో పోలీసులకు వెన్నుదన్నుగా ఉంటున్నారని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పోలీసులకు వారి సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. హోంగార్డులు తమ సేవల్ని చిత్తశుద్ధితో నిర్వహించి జిల్లా పోలీసు శాఖకి మంచి పేరు తేవాలని ఆశిస్తు న్నానని తెలిపారు. సమావేశంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శ్రీశైలరెడ్డి, హోంగార్డులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలపై అవగాహన కల్పించాలి

**ప్రజాశక్తి - వల్లూరు :** ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన కల్పించినప్పుడే అధిక దిగుబడులు సాధిస్తారని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదిశేషరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కొప్పోలు తప్పెట్లలో నిర్వహించిన హార్టికల్చర్ సోకపిట్ హౌస్ హోల్డ్ కంపోస్ట్ పిట్ కు సంబంధించి ఇంటింటి సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి సర్వే తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. రైతులకు హార్టికల్చర్‌పై అవగాహన కల్పించేలా ఉపాధి సిబ్బంది సర్వే నిర్వహించాలన్నారు. జాబ్ కార్డులు ఇకెవైసి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎపిఒ సుధారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

## నిరీక్షణ

**ప్రజా'దృష్టి'**

ఉభయ జిల్లాలో మొంథా తుపాన్ అపార నష్టాల్ని మిగిల్చింది. 10,813 ఎకరాల్లో నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా. ప్రకృతి శక్తులకు సమస్త జీవరాశి తలొంచాల్సిందే. ప్రకృతి శక్తులను పాలకులు నిర్లక్ష్యం చేయడం పరిపాటిగా మారింది. ఇది తీవ్ర దుష్పరిణామాలకు దారితీస్తుండడం అనుభవైదేక్యమే. ప్రకృతి ప్రకోపానికి గురైన పంటలకు ఇన్సూరెన్స్ చేయడాన్ని పాలకులు గాలికి వదిలేశారు. ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం గర్హనీయం. రాష్ట్రంలో కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన అనంతరం ఇన్సూరెన్స్, వాతావరణ ఆధారిత, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ఆధారిత వ్యవస్థల్ని మార్పులు చేసిన సంగతి తెలిసిందే. దేశానికి అన్నం పెట్టే రైతుల పంటలను బీమా చేయాల్సిన సర్కారు రైతులకు వదిలేయడం ద్వారా రైతాంగం తీవ్రంగా నష్టపోతుండడం ఆందోళన కలిగిస్తోంది. రైతాంగమే మీసేవా కేంద్రాలకు వెళ్లి పంటలకు ఇ-క్రాప్ చేయించుకోవడంపై ఆచరణలో సాధ్యం కాదనే సంగతి గ్రహించాలి. బీమా సదుపాయాల కల్పనపై అవగాహన లేకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోంది. ప్రభుత్వమే పంటలబీమా వంటి కీలక అంశాల్లో చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రహించాలి. ఇన్సూరెన్స్, పంటల బీమా విధానాల పట్ల చాలా మంది రైతులకు అవగాహన అంతంతమాత్రమేనని గ్రహించాలి. వాస్తవాల నేపథ్యంలో రైతుల తరుపున పాలకులు పూచీ పడాల్సి ఉంది. ఉమ్మడి కడప జిల్లాలో ఐదు లక్షల మంది రైతులు ఉన్నారు. ప్రతిఏటా చోటుచేసు కుంటున్న ప్రకృతి వైపరీత్యాల కారణంగా లక్షలాది మంది రైతుల జీవితాలు తలకిందులవుతున్న సంగతి తెలిసిందే. గత సర్కారు సకాలంలో పంట నష్టాల్ని లెక్కించి మరుసటి సీజన్ నాటికి పరిహారాలను అందించే ఉత్తమ విధానానికి శ్రీకారం చుట్టింది. జిల్లాలోని రైతుల మన్ననలు పొందింది. వైసిపి సర్కారు అశాస్త్రీయంగా చేసిన విభజన జిల్లాల గాయాలకు చికిత్స చేయడంపై కూటమి సర్కారు దృష్టి సారించింది. ఇదొక మంచి పరిణామం. ప్రజల భావోద్వేగాలతో కూడిన సున్నితమైన అంశం పరిష్కారానికి ఉద్దేశించింది. మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. మంత్రివర్గ ఉపసంఘం ఏర్పడిన అనంతరం వివాదాస్పదంగా మారిన జిల్లాలపై దృష్టి సారించింది. వివాదాస్పద జిల్లాల్లో పర్యటిస్తూవస్తోంది. రాష్ట్రంలో అశా స్త్రీయంగా విభజించిన జిల్లాల భౌగోళిక, రాజకీయ, ఆర్థిక, స్థానిక ప్రజల ఆశలు, ఆకాంక్షలపై అధ్యయనం చేసి నివేదిక అందించాల్సిన అవసరం ఉంది. కొంతవరకు కసరత్తు చేసినట్లు తెలుస్తోంది. ఉమ్మడి కడప జిల్లాలోని రాజంపేట పార్లమెంట్ కేంద్రాన్ని జిల్లా కేంద్రంగా మారుస్తామని ఎన్నికల హామీ అమలు చేయడంపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. రాజంపేట జిల్లా కేంద్రంపై దృష్టి సారించినట్లు సమాచారం. ఇందులోని సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తున్నట్లు తెలుస్తోంది. తుది నివేదిక రూపకల్పనలో భాగంగా మరోసారి అధ్యయనం చేసి నివేదిక రూపకల్పన చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

**- ప్రజాశక్తి - కడప ప్రతినిధి**

### కడప ఉక్కు సాధనే లక్ష్యంగా

## పోరాడుదాం : డివైఎఫ్ఐ

**ప్రజాశక్తి - కడప అర్బన్ :** స్వాతంత్ర్య సమరయోధులు, యువతకు స్ఫూర్తి ప్రదాతలుగా భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, చంద్రశేఖర్ ఆజాద్ వంటి అమరుల త్యాగాలబాటలో పయనిద్దామని, కడప ఉక్కు సాధనే లక్ష్యంగా పోరాటాలు సాగిద్దామని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరనాల శివకుమార్ తెలిపారు. డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని శనివారం నగరంలో నిహార్‌స్కిల్ డెవలప్మెంట్‌లో నిరుద్యోగులతో కలిసి డివైఎఫ్ఐ జెండాను జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివైఎఫ్ఐ 1980, నవంబర్ 1, 2, 3 తేదీలలో పంజాబ్ రాష్ట్రంలో లూథియానా గ్రామంలో ఏర్పడిందన్నారు. అందరికీ విద్యా, అందరికీ ఉపాధి లక్ష్యంగా దేశవ్యాప్తంగా పోరాడుతుందని పేర్కొన్నారు. నాటి నుంచి నేటి వరకు నిరుద్యగుల పక్షాన నిలబడి ముందుకు సాగుతుందని తెలిపారు. అధికారంలోకి వస్తే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక ఉద్యోగాల భర్తీ చేయకుండా చిన్నతరహా పరిశ్రమలు మూతపడే విధానాలు తెచ్చి ఉద్యోగాలు పోయే విధంగా చేసి నిరుద్యోగాన్ని పెంచుతున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ పరం చేస్తూ అంబానీ, అదానికి దేశాన్ని దేశ సంపదను దోచిపెడుతున్నారని వాపోయారు. విభజన హామీలులో ప్రధానమైన కడప ఉక్కును కేంద్రం పూర్తిగా విస్మరించిందన్నారు. కడప ఉక్కు వస్తే ప్రత్యక్షంగా, పరోక్షంగా వేల మందికి ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. తద్వారా రాయలసీమలో వలసలు తగ్గుతాయని చెప్పారు. కడప ఉక్కు ఆంధ్రుల హక్కు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా ప్రతి నిరుద్యోగికీ ఏడాదికి రూ. 3 వేల భృతి కల్పిస్తామని హామీ ఇచ్చారని, ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటిన హామీ అమలుకు నోచుకోలేదని వాపోయారు. రాబోవు రోజులలో విభజన హామీలు, కడప ఉక్కు సాధన, ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్లు, ఎన్నికల హామీల అమలు కోసం డివైఎఫ్ఐగా పోరాటాలు సాగిస్తామని తెలిపారు. పోరాటంలో నిరుద్యోగ యువత పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సునీల్, జిల్లా కమిటీ సభ్యులు ఎల్లయ్యా, నగర కార్యదర్శి విజయ్, ఉపాధ్యక్షులు పెద్దన్న, లోక నాథ్ రెడ్డి, దినేష్ దేవేంద్ర, నీలవేణి, శివమ్మ, కావ్య, సంజీవరాయుడు, శ్రీనాథ్ పాల్గొన్నారు.

## కార్పొరేషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలి : సిపిఎం

**ప్రజాశక్తి - కడప అర్బన్ :** నగరంలోని నజీర్ అనే వ్యక్తి తన ఇంటిపై భాగంలో భవన నిర్మాణం చేపట్టగా సదరు నిర్మాణాలను తొలగించాలని అదనపు కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు వేధిస్తున్నారని సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్ పేర్కొన్నారు. శనివారం సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నజీర్ అనే వ్యక్తి గత్యంతరం లేక కుటుంబంతో కలిసి నిరసన వ్యక్తం చేశారన్నారు. అదనపు కమిషనర్ రాకేష్ చంద్ర పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నట్లు సిపిఎం నగర కమిటీ దృష్టికి వచ్చిందన్నారు. కడప కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ రాకేష్‌చంద్ర, టౌన్ ప్లానింగ్ అధికారులు నజీర్ కుటుంబాన్ని వేధించడం సబబు కాదని పేర్కొన్నారు.. కడప కార్పొరేషన్‌లోని కొంతమంది అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బాధితుడికి న్యాయం జరిగే వరకూ సిపిఎం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. చట్టపరంగా కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకోకుండా, వ్యక్తిగత స్థాయిలో కక్ష సాధింపు ధోరణి అవలంభించడం సరైంది కాదన్నారు. ఆ వీధిలో అన్ని భవనాలకు ఆక్రమణల తొలగింపు మార్కింగ్‌లు వేసినప్పటికీ, ఈ ఒక్క కుటుంబాన్ని మాత్రమే లక్ష్యం చేసుకోవడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పద్ధతులు కార్పొరేషన్ అధికారులు తక్షణమే మానుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరి రెడ్డి పాల్గొన్నారు.

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు**

**కడప :** కడప మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ రాకేష్ చంద్ర, టౌన్ ప్లానింగ్ అధికారులు, డాక్టర్ తిరుమలరావు మూకుమ్మడిగా తమను వేధిస్తున్నారని పఠాన్ నజీర్ అహ్మద్ ఖాన్ కుటుంబం శుక్రవారం రాత్రి స్థానిక ఇందిరాగాంధీ సర్కిల్ వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేసిన విషయం తెలిసిందే. బాధిత కుటుంబాన్ని శనివారం కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి అలీఖాన్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులుమయానా రహమతుల్లా ఖాన్ పరామర్శించారు. కడప కార్పొరేషన్ అధికారులు కుటుంబాన్ని వేధింపులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బాధితుడికి న్యాయం జరిగే వరకూ కాంగ్రెస్ పార్టీ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.

## బిర్సా ముండాకు ఘన నివాళి

**ప్రజాశక్తి - కడప**


మాట్లాడుతున్న గిరిజన సంక్షేమశాఖ అధికారి

ఆదివాసీల హక్కుల కోసం బ్రిటిష్ వారుతో పోరాడిన వీరుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా నగరంలోని గిరిజన బాలుర పాఠశాలలో ఘన నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సరస్వతి హాజరై మాట్లాడారు. బ్రిటిష్ వారు గిరిజనులపై దాడులు చేసి సందర్భంలో బ్రిటిష్ వారితో పోరాడిన వీరుడు బిర్సా ముండా అని ఆయన ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని విద్యార్థులు సూచించారు యానాదుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నీలం సురేంద్ర మాట్లాడుతూ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బిర్సా ముండా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిదానికి శాఖ ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. గిరిజనుల కోసం అతిపిన్న వయస్సులో పోరాడిన వీరుడు అన్నారు. కార్యక్ర మంలో గిరిజన సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ సురేష్, చిన్నరావు, ఆనందరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు గిరిజన సంఘం నాయకులు విద్యార్థులు ఉద్యోగులు పాల్గొన్నారు.


నిరుపయోగంగా ఆటోలను చూపుతున్న గౌస్‌పీర్

## ఎస్‌సిల హక్కులు కాపాడాలి

**ప్రజాశక్తి - కడప అర్బన్**

ఎస్‌సిల హక్కులు కాపాడాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పీర్ పేర్కొన్నారు. శనివారం కడపలో నిరుపయోగంగా ఉన్న శానిటేషన్‌కు సంబంధించిన వాహనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం యంత్రాలు కాదు, ఇవి ఎస్‌సి వర్గాల ఆశల్ని, అవకాశాల్ని ప్రతిబింబించేవని తెలిపారు. 2019లో టిడిపి ప్రభుత్వం ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసిన వాహనాలు శానిటేషన్ సేవల కోసం నిరుద్యోగ ఎస్‌సి కుటుంబాలకు ఇవ్వాల్సినవని చెప్పారు. ఏడేళ్లు గడిచినా వీటిని పంపిణీ కాకుండా నిర్లక్ష్యంగా మూలన పడేయడం దారుణమని చెప్పారు. టిడిపి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయినప్పటికీ ఎటువంటి పురోగతి సాధించలేదని తెలిపారు. వాహనాలను పూర్వస్థితికి తేవాలన్నారు. కడప ఎమ్మెల్యే, ఎస్‌సి కార్పొరేషన్ అధికారులు వెంటనే స్పందించాలని చేయాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని హెచ్చరించారు. కార్యక్రమంలో 33, 36, 46, 44వ డివిజన్ల ఇన్‌ఛార్జులు కరీం, దాసరి శ్రీనివాసులు, ముబారక్, సిద్ధిక్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మాక్ అసెంబ్లీకి విద్యార్థులు ఎంపిక

**ప్రజాశక్తి - కడప అర్బన్**

జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న మౌఖిక, రాత, క్విజ్ పోటీలలో కడప నియోజవర్గం నుంచి బి.దీక్ష జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భాగరపేట, రాజేశ్వరీ గవర్నమెంట్ బాలికల ఉన్నత పాఠశాల కడప, మహమ్మద్ అనస్ నగర పాలక ఉన్నత ఉర్దూ మెయిన్ పాఠశాల కడప విద్యార్థులు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి మాక్ అసెంబ్లీకి ఎంపికైన విద్యార్థులను ఎంఇఒలు రఫీక్ అహ్మద్, ఇర్షాద్ అహ్మద్ అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆకేపాటి శ్రీనివాసులరెడ్డి, సాధిక్ అలీ, కేశవరెడ్డి, అహ్మద్ అలీ, గైడ్ టీచర్లు పాల్గొన్నారు.

## అన్ని పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి

**- రైతులు, కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్**

**ప్రజాశక్తి-కడప అర్బన్**


దెబ్బతిన్న పంటలను చూపుతున్న జిల్లా కార్యదర్శి

జిల్లాలో మొంథా తుపాన్ ప్రభావంతో పెన్నా, కుందూ, పాపాఘ్ని నదీ పరివాహక ప్రాంతాలు, బద్వేల్ రెవెన్యూ డివిజన్ ప్రాంతంలో వరిపంట, అరటి, మినుము, కంది, మొక్క జొన్న పత్తి, చామంతి పూలు, ఇతర వాణిజ్య, ఉద్యాన పంటలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయని, అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ తెలిపారు. శనివారం సిపిఎం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లాలో కురిసిన అధిక వర్షాలతో పత్తి, వరి, మొక్కజొన్న, శనగ, మిర్చి వంటి పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. వెన్ను దశలో ఉన్న వరిపంట తుపాన్ ప్రభావంతో నేలకొరిగి వరి కంకులు నీటిలో నానుతున్నాయని చెప్పారు. వరిపంట నేలకూలటంతో యంత్రాలతో కోయడం సాధ్యపడకపోవడంతో ఖర్చుపెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. దిగుబడి సగానికి సగం తగ్గే అవకాశం ఉందని తెలిపారు. దిగుబడి తగ్గడం, కోత ఖర్చులు పెరగడంతో వరిపంట సాగుచేసిన రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోనున్నారని చెప్పారు. తుపాన్ ప్రభావంతో అధికవర్షాలు, పెనుగాలుల కారణంగా పంటలు భారీగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. దెబ్బతిన్న అన్ని పంటలకు తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే పంటనష్టం గురించి అంచనా వేసేందుకు వ్యవసాయ, రెవెన్యూ, ఉద్యాన శాఖల అధికారులతో బృందాలను వేసి నిస్పక్షపాతంగా పంటలు నష్టపోయిన రైతులను గుర్తించాలని కోరారు. పరిశీలన బృందాలలో అధికారులు, సిబ్బందితోపాటు రైతు సంఘం, కౌలు రైతుసంఘాల ప్రతినిధులను భాగస్వాములను చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే దెబ్బతిన్న అన్ని ఆహార పంటలకు ఎకరాకు రూ. 25వేలు, వాణిజ్య, ఉద్యాన పంటలకు ఎకరాకు రూ. 50వేలు నష్టపరిహారం ఇవ్వాలని పేర్కొన్నారు. రైతులు, కౌలు రైతులు అందరికీ పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన, పోరాటాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ. రామ్మోహన్, మనోహర్, అన్వేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరిరెడ్డి పాల్గొన్నారు.

## అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**- మొదటి ఇన్నింగ్స్‌లో 125 పరుగులకే కుప్పకూలిన కర్నూలు జట్టు**

**ప్రజాశక్తి - కడప**


తలపడుతున్న కడప, కర్నూలు జట్లు

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని వై.ఎస్. రాజారెడ్డి ఎసిఎ స్టేడియం, కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో సౌత్ జోన్ అండర్-14 మల్టీడే అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్ శనివారం ప్రారంభమైంది. ఇందులో కర్నూలు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 125 పరుగులకే కుప్పకూలింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించిన కర్నూలు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 69.5 ఓవర్లలో 125 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని రిషిత 44 పరుగులు చేశాడు. కడప జట్టులోని ముని జ్ఞానేశ్వర్ అద్భుతంగా పోలింగ్ ప్రదర్శించి 4 వికెట్లు తీసుకున్నాడు. అనంతరం మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించిన కడప జట్టు ఆట ముగిసే సమయానికి 24.0 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 68 పరుగులు చేసింది. ఆ జట్టులోని అస్కాన్ 31 పరుగులు (నాటౌట్) చేశాడు. కర్నూలు జట్టులోని హేమంత్ ఒక వికెట్ తీసుకున్నాడు. **మొదటి ఇన్నింగ్స్‌లో నెల్లూరు 186 ఆలౌట్...** కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో ప్రారంభమైన మ్యాచ్‌లో నెల్లూరు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 58.5 ఓవర్లలో 186 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని చిన్ను కిషన్ 48 పరుగులు చేశాడు. అనంతపురం జట్టులోని రోహిత్ రెడ్డి అద్భుతంగా పోలింగ్ ప్రదర్శించి 6 వికెట్లు తీసుకున్నాడు. అనంతరం మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించిన అనంతపురం జట్టు ఆట ముగిసే సమయానికి 37.0 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 86 పరుగులు చేసింది. ఆ జట్టులోని పంకజ్ 33 పరుగులు చేశాడు. నెల్లూరు జట్టులోని శ్రీ చరణ్ రెండు వికెట్లు తీసుకున్నాడు.



## భూమికి పచ్చాని రంగేసినట్లు..

**ప్రజాశక్తి - చాపాడు**

'భూమికి పచ్చాని రంగేసినట్లు' అనే సినిమా పాటను తలపించేలా మైదుకూరు ప్రాంతం పచ్చదనాన్ని పరుచుకుంది. ఆకుపచ్చదనం కనుకు దర్శనమిస్తోంది. మైదుకూరు, చాపాడు, ఖాజీపేట మండలాల పరిధిలో వరి పంట అధికంగా సాగు చేశారు. నెల్లూరు-బళ్లారి హైవే రోడ్డు మీద నుంచి పొలాల్లోకి ఎటుచూసినా పచ్చదనమే. కనుచూపుమేరా వరి పంట పచ్చగా కనప డుతుండడంతో చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. కెసి కెనాల్ కాలువ వెంట తాటిచెట్లు ఉండడంతో కోనసీమ అందాలను తలపిస్తున్నాయి.

## అద్దె రూముల కోసం దరఖాస్తులు

**ప్రజాశక్తి - పులివెందుల టౌన్**

అద్దె రూముల కోసం దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాముడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పురపాలక సంఘానికి చెందిన వివిధ షాపింగ్ కాంప్లెక్స్‌లో ఖాళీగా ఉన్న రూములను అద్దెకు ఇవ్వను న్నట్లు తెలిపారు. స్వాధీన పరచిన తేది నుండి మూడేళ్ల కాలానికి నెల అద్దె చెల్లించు పద్ధతిపై రూములు కేటాయిస్తామన్నారు. ఈనెల 7న ఉదయం 10.30నిమిషాలకు హాజరుకావాలన్నారు. బహిరంగ వేలం ద్వారా రూములు కేటాయించనున్నట్లు వివరించారు. ఆసక్తిగల వారు రూ.వంద చెల్లించి దర ఖాస్తు చేసుకోవాలన్నారు. 7న నేరుగా వేలంలో పాల్గొనవచ్చన్నారు. వివరాలకు కార్యాలయ వేళలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5గంట ల్లోపు సంబంధిత రెవెన్యూ అధికారి, ఆర్ఐ లేదా ఎ1అధికారిని సంప్ర దించాలన్నారు.

## సత్తా చాటిన శ్రీచైతన్య విద్యార్థులు

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు టౌన్**

క్యాట్ మొదటి లెవెల్ పరీక్షల్లో స్థానిక బొల్లవరంలోని శ్రీచైతన్య విద్యార్థులు అత్యధికంగా ద్వితీయ స్థాయి లో 225 మంది ఎంపికైనట్లు విద్యా సంస్థల ఎజిఎం నాగిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎజిఎం మాట్లా డుతూ మ్యాథమెటిక్స్ సబ్జెక్టులో 90, ఫిజిక్స్ సబ్జెక్టులో 50, కెమిస్ట్రీ సబ్జెక్టులో 85 మంది విద్యార్థులు ద్వితీయ స్థాయికి అర్హత సాధించినట్లు తెలిపారు. పటిష్టమైన పాఠ్యప్రణాళిక, అత్యంత నైపుణ్యం కలిగిన బోధన, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఇంతటి ఘనవిజయం సాధిం చడానికి వీలైందన్నారు. ప్రిన్సిపల్ హైందవి, ఐకాన్ ఇన్‌ఛార్జి సుధాకర్, సి బ్యాచ్ ఇన్‌ఛార్జి నాగేంద్ర. డీన్ వినయ్, ప్రైమరీ ఇన్‌ఛార్జి వరలక్ష్మి, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు 'శ్రీచైతన్య' విద్యార్థి

**ప్రజాశక్తి - వేంపల్లె**



విద్యార్థికి నగదు బహుమతి అందజేస్తున్న చక్రపాణిరెడ్డి

రాష్ట్రస్థాయిలో జరిగే చెస్ పోటీలకు స్థానిక శ్రీచైతన్య పాఠశాల విద్యార్థి తలారి ధాన్యశ్రీ ఎంపికైనట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి తెలిపారు. శనివారం పాఠశాల ఆవరణలో చెస్‌లో ప్రతిభ చూపిన విద్యార్థిని కర స్పాండెంట్ చక్రపాణిరెడ్డి అభినందించారు. నగదు బహుమతిని అంద జేశారు. అనంతరం చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ జిల్లాస్థాయిలో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్-17 బాలికల చెస్ పోటీల్లో తలారి ధాన్యశ్రీ ఉత్తమ ప్రతిభ చాటినట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో నవంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు పార్వతీపురం మన్యం జిల్లాలో జరిగే పోటీలకు ధాన్యశ్రీ హాజరవుతుందన్నారు. తమ పాఠశాల విద్యార్థులు చదువు, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడల్లోనూ రాణిం చడం గర్వకారణమని పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన ఉపా ధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లుకు కూడా ఆయన అభినందించారు.

## 5న కొండయ్య స్వామి జన్మదిన వేడుకలు

**6 నుంచి 8 వరకు బండలాగుడు పోటీలు**

**ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)**



మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ధరణి తిమ్మాయపల్లిలోని నీళ్లస్వామి అవధూత కొండయ్య స్వామి 44వ జన్మదిన వేడుకలను ఈనెల 5 నుంచి 8 వరకు ఘనంగా నిర్వహి స్తున్నట్లు స్వామి వారి శిష్య బృందం తెలిపింది. 5న బుధవారం స్వామి వారి జన్మదినం సందర్భంగా భారీ కేక్ కేట్ చేయ నున్నట్లు తెలిపారు. కోలాటం, చెక్కభజన రాత్రి ప్రభా కార్యక్రమం, ఆర్కెస్ట్రా, జబర్దస్త్ కార్యక్రమం ఉంటుం దన్నారు. రామాంజనేయ యుద్ధం, సత్య హరిశ్చంద్ర నాటకాలు ప్రదర్శిస్తారన్నారు. 6న గురువారం రాత్రి మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర నాటకం ఉంటుందన్నారు. ఉదయం 6 గంటలకు రాష్ట్రస్థాయి ప్రత్యేక బండలాగుడు పోటీలు ఉంటాయన్నారు. మొదటి బహుమతి రూ.3 లక్షలు, రెండవ బహుమతి రూ.2 లక్షలు ఉంటుందన్నారు. 7న పెద్ద బండ పోటీలు ఉంటాయన్నారు. మొదటి బహుమతి రూ.1,58,118, రెండవ బహుమతి రూ.1,08,118, మూడవ బహుమతి రూ.75,118, నాల్గవ బహుమతి రూ.50,118, ఐదవ బహుమతి రూ.25,118 నగదు బహుమతి ఉంటుందన్నారు. 8న చిన్న బండ, మనుషులచే గుండు ఎత్తు పందెం, పరుగు పందెం పోటీలు ఏర్పాటు చేశామన్నారు. నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## బయల్పడిన శ్రీకృష్ణదేవరాయ శిలాశాసనం

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు**



ప్రొద్దుటూరు పట్టణం సినీహబ్ వెనక ఓ ఇంటి నిర్మాణం కోసం తవ్వుతుండగా శ్రీకృష్ణదేవరాయ శిలాశాసనం ఒకటి బయట పడిందని భారత పురావస్తు పరిశోధన శాఖ డైరెక్టర్ మునిరత్నంరెడ్డి తెలిపారు. కొత్తగా నిర్మించే ఇంటి కోసం సూపర్‌వైజర్‌గా పని చేస్తున్న ప్రొద్దుటూరుకు చెందిన వెన్నపూస భరత్‌రెడ్డి ఈ విషయాన్ని మునిరత్నంరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. క్రీస్తు శకం 1523 జనవరి 24 శనివారం ఈ శిలా శాసనం వేయించారన్నారు. విశ్వవిజేత శ్రీకృష్ణదేవరాయలు తిరుమలదేవి పుణ్యం కోసం కావులూరు గ్రామంలోని చెన్నకేశవస్వామి ఆలయం ప్రాకారం, కోడి (ఆలయశిఖరం) కట్టించారని వివ రించారు. కావులూరు ప్రాంతంలోని తిప్పారెడ్డిపల్లి, గ్రామనపల్లి రెండు గ్రామాలకు నుంచి వచ్చే దొమ్మరి పన్నును దొమ్మరి రామచంద్రుడు తిరుమల రాయని కుమారుడు రాజులయ్య చెన్నకేశవ స్వామికి ఇచ్చారని తెలిపారు.

## సిఎన్ఆర్ ఆసుపత్రి సీజ్

**ప్రొద్దుటూరు :** పట్టణ పరిధిలోని సిఎన్ఆర్ ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధి.కారులు శనివారం సీజ్ చేశారు. ఆసుపత్రిలో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారనే ఆరోపణలు రావడంతో అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ గీత మాట్లాడుతూ స్కానింగ్ యంత్రం స్థానిక ఆర్ఎంపీ క్లినిక్ మార్చారన్నారు. ఈ యంత్రాన్ని కనీసం పక్క రూముకు కూడా రవాణా చేయకూడదనే నిబంధనలు ఉన్నాయన్నారు. ఈ నిబంధనలను ఆసుపత్రి యాజమాన్యం ఉల్లంఘించిందన్నారు. ఈ ఆసు పత్రికి నాలుగు సంవత్సరాలుగా రిజిస్ట్రేషన్ చేయించలేదన్నారు. విషయాన్ని ఉన్నతా ధికారులకు తెలియజేస్తామన్నారు. ఆసుపత్రిని సీజ్ చేస్తున్నట్లు గీత తెలిపారు.





# డంపింగ్ యార్డును తలపిస్తున్న సంత మార్కెట్

### కుప్పలు తెప్పలుగా కుళ్లిన కూరగాయల నిల్వలు..పట్టని మున్సిపల్ అధికారులు

**ప్రజాశక్తి - పులివెందుల టౌన్**



స్థానిక శ్రీరంగనాథ స్వామి సంత మార్కెట్ డంపింగ్ యార్డును తలపిస్తోంది. అక్కడ కుప్పలు తెప్పలుగా కుళ్లిన కూరగాయల నిల్వలు పేరుకుపోయి ఉన్నాయి. దుర్వాసనను భరించలేకున్నామని ప్రజలు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు పట్టనట్లు వ్యవ హరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంత మార్కెట్లో ఎక్కడ చూసినా కుళ్లిన కూర గాయలు దర్శనమిస్తున్నాయి. సంత మార్కెట్‌కు వచ్చే ప్రజలు దుర్వాసన భరిం చలేక పోతున్నారు. మార్కెట్‌కు వచ్చి కూరగాయలు కొనుగోలు చేయాలంటే దుర్వాసనకు ఎక్కడ అనారోగ్య పాలవుతామోనని ప్రజలు వాపో తున్నారు. సంత మార్కెట్లో కుళ్లిన కూరగాయల నిల్వలున్నా మున్సిపల్ అధి కారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణ లున్నాయి. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా అధి కారులు తూతూ మంత్రంగా పరిసరాల శుభ్రత పాటించి తర్వాత పట్టించు కోవడం లేదని విమ ర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సంత మార్కెట్లో కుళ్లిన కూరగాయలు నిల్వలు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రధాని మోడీ వ్యాఖ్యలు హాస్యాస్పదం

**ప్రజాశక్తి - వేంపల్లె**

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ శత్రువుల ఇళ్లలోకి చొరబడి కొడతామని మోడీ చెప్పడం శోచనీయం అన్నారు. అక్రమ వలసదారుల పేరుతో కొన్ని వందల మంది భారతీయులను అమెరికా ప్రభుత్వం చేతులకు సంకెళ్లు వేసి కాళ్లకు గొలుసులు కట్టి సైనిక విమానంలో 24 గంటలపాటు పశువుల కంటే హీనంగా రవాణా చేసినప్పుడు ఈ ప్రగల్బాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. మెక్సికో, కొలంబియా వంటి దేశాలు అమెరికా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపాయన్నారు. మరికొన్ని దేశాలు తమ విమానాలు పంపించి తమ దేశ పౌరులను గౌరవప్రదంగా తమ దేశానికి తీసుకొచ్చాయని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం అమెరికా ప్రభుత్వానికి నిరసన తెలియజేయక పోవడంతోపాటు ఇండియా విమానాలు పంపి వారిని గౌరవప్రదంగా దేశానికి తీసుకు రాలేక పోయారని విమర్శించారు. ఇప్పుడేమో ఉత్తర కుమార ప్రగల్బాలు పలుకుతున్నట్లు ఎద్దేవా చేశారు. అమెరికా ఒత్తిడికి తలొగ్గి మన మిత్ర దేశమైన రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోవడం మోడీ ప్రభుత్వం నిలుపుదల చేసిందన్నారు. ఇంతకంటే పిరికిపంద చర్య మరొకటి ఉంటుందా అని ప్రశ్నించారు.

కాంగ్రెస్ అగ్ర నాయకులు నెహ్రూ, పటేల్ మధ్య విభేదాలు ఉన్నట్లు సృష్టించి నెహ్రూ ప్రతిష్టను దెబ్బతీయాలని మోడీ పదేపదే మాట్లాడడం అభ్యంతరకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ నెహ్రూ ను ప్రధానమంత్రిగా చేసి పటేల్‌ను ఉప ప్రధానిగా, కేంద్ర హోంమంత్రిగా చేసి ఇద్దరిని గౌరవించిందని తెలిపారు. బిజెపి చేసింది ఏమిటని ప్రశ్నిం చారు. కాంగ్రెస్ పార్టీ హిమాలయం వలే ఉన్నతమైందన్నారు. ఈ విష యాన్ని మోడీ, బిజెపి నాయకులు గ్రహిస్తే మంచిదని తులసిరెడ్డి సూచించారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములకు ఘన నివాళులు





నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్యులు

**ప్రజాశక్తి - దువ్వూరు**

ఆంధ్ర రాష్ట్ర అవతరణ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరా ములుకు, గాంధీ మహాత్ముడికి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పిం చారు. ప్రాథమిక పాఠశాల మెయిన్ రోడ్డులో ఉన్న అమరజీవి పొట్టి శ్రీరా ములు విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్య క్షులు పేర్ల శేషయ్య, ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ ఆరవీటి సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, ఈపూరి సత్యనారాయణ, ఆరవీటి నాగేశ్వరరావు, దేవతి రాము, కొప్పోలు కిషోర్, ముత్తు సత్యనారాయణ, మహేంద్ర పాల్గొన్నారు.

**చాపాడు (మైదుకూరు) :** అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మైదుకూరు స్థానిక మార్కెట్ కూడలిలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సభ అధ్యక్షులు ప్రసాద్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్‌పి హైస్కూల్ హెడ్మాస్టర్ ఎస్ఎమ్‌డీ ఇలియాస్ అహమ్మద్, ఉపాధ్యాయులు గోశెట్టి రామమోహన్, విజయ్, నరసింహ రాజు, దరిశ శ్రీనివాసులు, అందే బాలగంగాధర్ రావు, రాధా నరసింహరాజు, కె.ఆనందరావు, గుండా పద్మనాభయ్య, సురేంద్ర నాయక్, బాబు పాల్గొన్నారు.



పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

## ప్రయివేటీకరణ పేదలకు అన్యాయం చేయడమే

**ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం**

మెడికల్ కాలేజీలను తెలుగుదేశం ప్రభుత్వం ప్రయివేటీకరించడం పేదలకు అన్యాయం చేయడమేనని మైదుకూరు మాజీ ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం యోగి వేమారెడ్డి సత్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019, 2024లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం స్థాపించిన కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ప్రయివేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు మేకల రత్నకుమార్, మాజీ సింగిల్ విండో చైర్మన్ సుబ్బారెడ్డి, నాయకులు ఎత్తపు సుబ్బారెడ్డి, వెంకటరామిరెడ్డి, శంకర్‌రెడ్డి, బండి సుబ్బరాజా, మనోహరాచారి, ఉమాపతి, సప్లయర్ భాస్కర్‌రెడ్డి, పెసల రవిశంకర్‌రెడ్డి, కొండారెడ్డి, కృష్ణారెడ్డి, గాజులరామయ్య పాల్గొన్నారు.

## పిపిపి విధానాన్ని ప్రజలందరూ వ్యతిరేకించాలి

**ప్రజాశక్తి - వేంపల్లె**

రాష్ట్రంలో ఉన్న వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రయివేటు వ్యక్తులకు అప్పజెప్పే విధానాన్ని ప్రజలందరూ వ్యతిరేకించాలని జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం వేంపల్లెలోని ఆయా ప్రాంతాల్లో వైసీపీ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి పిపిపి విధానాన్ని వ్యతిరేకిస్తున్నట్లు సంతకాల సేకరణ చేపట్టారు. అలాగే ప్రజలందరికి కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలపై చేస్తున్న వాటిపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు రాచినేని వేణుగోపాల్, రవిశంకర్ గౌడ్, రామచంద్రారెడ్డి, ప్రసాద్, గాతాల శ్రీను, వార్డు మెంబర్ గణేష్, ముత్యాల ఆంజనేయులు, కటిక చంద్రశేఖర్, కటిక నాగేంద్ర, రాజా, మణి గోపాల్‌రెడ్డి, ఓబులేసు, మాజీ చైర్మన్ కుమ్రాకుల వెంకటేశు, బండాల షుకుర్, అబ్దుల్ హకీం, జరిపిటి సుధాకర్, బాబా షరీఫ్, బికారి పాల్గొన్నారు.

## మిత్ర సేవలపై ప్రజలకు అవగాహన

**ప్రజాశక్తి - వేంపల్లె**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇ వాట్సాప్ గవర్నెన్స్ సేవలపై ప్రజలకు ట్రిపుల్‌ఐటి విద్యార్థులు అవగాహన కల్పించారు. ఇడుపులపాయి ఆర్కేవ్యాలీ ట్రిపుల్‌ఐటి ఎన్ఎస్ఎస్ యూనిట్ 14-15 ఆధ్వర్యంలో శనివారం మండలంలోని ఇడుపులపాయి, కుమ్మరాంపల్లె, చింతలమడుగుపల్లె, తాళ్లపల్లెల్లో శిబిరాలను నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయా గ్రామాల్లో ఉన్న ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 254 సేవలను తెలిపారు. వాట్సాప్ ద్వారా చదువు రాని వారు కూడా వాయిస్ మెసేజ్‌తో పథకాలు తెలుసుకోవచ్చు అన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ పౌరసేవలను ఇంటి వద్ద నుంచే పొందవచ్చని ప్రజలకు సూచించారు. జనన, మరణ పత్రాలు, ఆస్తి పన్ను, విద్యుత్ బిల్లుల చెల్లింపుల వంటి వాటి కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. ఆన్‌లైన్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ట్రిపుల్‌ఐటి పరిపాలనాధికారి డాక్టర్ పెను గొండ రవికుమార్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ దీప్తి, ప్రొగ్రాం ఆఫీసర్లు డాక్టర్ కోనప్ప, డాక్టర్ రత్నకుమారి, డాక్టర్ తిరుపతిరెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి జయంతి

**ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం**



జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి సప్త ద శోత్తర (417వ) జయంతి మహోత్సవాలను దేవ దాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా జరగనున్నట్లు మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. శనివారం వైభవంగా ప్రారంభమై సోమవారం వరకు జరు గుతాయన్నారు. ఈ సందర్భంగా భక్తులకు చలువ పందిర్లు, శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి మఠంను విద్యుద్దీపాలతో అలంకరించారు. ప్రత్యేక క్యూ లైన్, అన్నదానం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## 269 మందిపై కేసులు నమోదు

**చాపాడు (మైదుకూరు) :** మైదుకూరు అర్బన్ పిఎస్ పరిధిలో గత ఆరు నెలల కాలంలో మద్యం సేవించి మోటరు వాహనాలు నడిపే 107 మందిపై కేసులు నమోదు చేసినట్లు సిఐ రమణారెడ్డి తెలిపారు. వీరితోపాటు బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించి ప్రజా శాంతికి భంగం కలిగించే 162 మందిపై కూడా కేసులు నమోదు చేసి కోర్టు ముందు హాజరుపరిచామని తెలిపారు. మద్యం సేవించి మోటరు వాహనాలు నడపేవారికి, ఎదురుగా వస్తున్న వాహనదారులకు కూడా ప్రమాదమని తెలిపారు.



మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డిని సన్మానిస్తున్న నరసింహారెడ్డి

## వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నరసింహారెడ్డి

**ప్రజాశక్తి - చాపాడు**

వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మైదుకూరు మండలం వరదాయపల్లెకు చెందిన మూడమాల నరసింహారెడ్డిని నియ మించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డిని కలిసి పూల మాల, శాలువతో సత్కరించారు. అనంతరం నరసింహారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియ మిం చడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తాన న్నారు. కార్యక్రమంలో మొర్రాయపల్లె గ్రామ సర్పంచ్ ఎర్రగుడి శ్రీని వాసు లురెడ్డి, బద్రిపల్లె ఓబులరెడ్డి, మాజీ ఎంపిటీసీ మహేష్ యాదవ్, వైసిపి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గూడూరు మహమ్మద్ దస్తగిరి పాల్గొన్నారు.

## రేపు అన్నప్రసాద వితరణ

**ప్రజాశక్తి - ఖాజీపేట**

మండల పరిధిలోని పుల్లూరు సమీపంలో ఉన్న నాగ నాథేశ్వర కోన వద్ద ఉన్న కాశినాయన ఆలయంలో కార్తిక రెండవ సోమవారం సందర్భంగా ప్రత్యేకపూజలు, అన్నప్రసాద వితరణ ఉంటుందని ఆలయ కమిటీ ప్రతినిధి రెడ్యం సుబ్బారెడ్డి తెలిపారు. ఆయా కార్యక్రమాలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.

## క్విజ్ పోటీల్లో బాలుర పాఠశాల విద్యార్థి ప్రతిభ

**ప్రజాశక్తి - వేంపల్లె**

భారత రాజ్యాంగ వారోత్సవాలలో భాగంగా తాలుకా స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో వేంపల్లె జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి శివకేశవ ప్రతిభ చాటినట్లు హెచ్ఎం శివ మునెమ్మ తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో ప్రతిభ చూపడంతో రాష్ట్రస్థాయికి ఎంపి కైనట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి ఎంచుకున్న రంగాల్లో ముందుకు వెళ్లి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. శివకేశవ గతంలో కూడా వివిధ పోటీల్లో విజేతగా నిలిచినట్లు చెప్పారు. రాష్ట్ర స్థాయిలో జరిగే క్విజ్ పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ఎంపిక కావడం పట్ల ఎఇఒ వెంకట్రామిరెడ్డి అభినందించారు. ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.





సిఎస్ఆర్ గ్రాంట్ చెక్‌ను అందజేస్తున్న అధికారులు

## యుసిఐఎల్ గ్రాంట్‌తో గ్రామాల అభివృద్ధి

**ప్రజాశక్తి - వేముల**

యురేనియం కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ (యుసిఐఎల్) పుష్పగిరి విట్రియో రెటినా ఇన్‌స్టిట్యూట్‌కు రూ.24.20లక్షలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) గ్రాంట్‌ను అధికారికంగా ఆమోదించి ఆ సంస్థకు అందించింది. ఈ ప్రధాన ఆర్థిక సహకారం ప్రత్యేకంగా అవసరమైన వైద్య పరికరాల సేకరణ కోసం కేటాయించబడిందని యూసిఎల్ తుమ్మలపల్లె, కడప జిల్లా, చుట్టుపక్కల గ్రామాల్లో అంధత్వాన్ని తగ్గించేందుకు విని యోగిం చను న్నట్లు అధికారులు తెలిపారు. గ్రాంట్ చెక్కును యుసిఐఎల్ జనరల్ మేనేజర్ (మిల్లు) సుమన్ సర్కార్, పుష్పగిరి విట్రియో రెటీనా ఇన్‌స్టిట్యూట్ యూనిట్ హెడ్ సూర్య ప్రకాష్‌కు శనివారం అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ (కొనుగోలు), ఎస్.కె బర్మాన్, తుమ్మలపల్లె యుసిఐఎల్ భూసేకరణ అధికారి, సిఎస్ఆర్ ఇన్‌ఛార్జి డాక్టర్ బి.నవీన్ కుమార్ రెడ్డి, సహ కీలక యుసిఐఎల్ అధికారులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యలపై అవగాహన

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)**

స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలోని శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం ట్రాఫిక్ సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ట్రాఫిక్ సిఐ రాజగోపాల్ యాదవ్ విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. ప్రొద్దుటూరులో ప్రధా నంగా యువత డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను సరిగా నడపకపోవడం, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ చేస్తున్నారని తెలి పారు. వీరివల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ప్రాణనష్టం గురించి ఆయన వివరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల కరస్పాండెంట్ అర్కటవేముల హరినారాయణ మాట్లాడుతూ ఈ మధ్యనే బస్సు దగ్ధమైన ఘటనను ఉదహరించారు. కార్యక్రమంలో కళాశాల కో-ఆర్డినేటర్ గౌరీశంకర్, ప్రిన్సిపల్ శారద భవాని, ఇన్‌స్ట్రక్టర్ దావీద్, విద్యార్థులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న ట్రాఫిక్ సిఐ రాజగోపాల్ యాదవ్



నీళ్లలోనే పర్యటిస్తున్న సిపిఎం నాయకులు

## కనీస వసతుల్లేని సుందరయ్య నగర్

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు**

మండలంలోని కొత్తపల్లి పంచాయతీ సుంద రయ్య నగర్‌లో కనీస వసతుల్లేవని, గ్రామమంతా బురద మయమని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. శనివారం సుందరయ్య కాలనీలో సిపిఎం నాయకులు మోకాలి లోతు నీళ్లలో పర్యటించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ వర్షం వస్తే ఇళ్లకు చేరుకునే దానికి కూడా వీలులేని పరిస్థితి అన్నారు. పక్కనే ఉన్న స్థలాలు, వ్యాపారాలు చేస్తున్న వారికి పెద్దపెద్ద రోడ్లు వేశారన్నారు. నివాసమున్న పేదలకు మాత్రం కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితిని పంచాయతీ కార్యాలయంలో విన్న వించుకుంటే అక్కడ వేరే పార్టీ వాళ్లు ఉన్నారు రోడ్డు వేయమని సర్పంచ్ మాట్లాడుతున్నారని ఆరోపించారు. పార్టీలకు, అభివృద్ధికి సంబంధం ఏమిటో ఆలో చించాలన్నారు. రానున్న పం చాయతీ ఎన్నికల్లో సుం దరయ్య నగర్‌ను ఎవరైతే అభివృద్ధి చేస్తారో వారికి ఓట్లు వేస్తామని, అవసరమైతే సర్పంచ్‌గా పోటీ చేస్తామని ప్రజలు తెలిపారన్నారు. ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి వర్షంలోనే ఈ రోడ్డుపై నిలబడి అధికారులను పిలిపించుకొని జెసిబిలతో రెండు గంటల్లోపు రోడ్డు మీద ఉన్న నీటిని క్లియర్ చేసి నీళ్లు వెళ్లే మార్గాన్ని పరిశీలించారని తెలిపారు. కార్యక్రమంలో సుందరయ్య నగర్ ప్రాంత కార్యదర్శి శేఖర్, చెన్నమ్మ, డివైఎఫ్ఐ కార్యదర్శి విశ్వనాథ్, లక్ష్మి, సుజాత, కలమ్మ, స్థానికులు పాల్గొన్నారు.



పింఛను పంపిణీలో భూపేష్‌రెడ్డి

## పేదల సేవలో కూటమి ప్రభుత్వం

**ప్రజాశక్తి - జమ్మలమడుగు**

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంతో పేదల సేవలో కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వంగా ఉం దని నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బ రామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం పెద్దముడియం మండలం నెమళ్లదిన్నె గ్రామంలో పెన్షన్ పంపిణీలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మొంథా తుపాన్‌తో దెబ్బతిన్న పొలాలను పరిశీలించారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, గ్రామ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, విఘ్నేశ్వర్‌రెడ్డి, మండల టిడిపి యువత అధ్యక్షుడు పాలూరు సుధీర్ కుమార్‌రెడ్డి, కూటమి నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు. అనంతరం జమ్మలమడుగు మున్సి పాలిటీ పరిధిలోని ముద్దనూరు రోడ్డులో ఉన్న పీఆర్ స్కూల్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో భూపేష్‌రెడ్డి పాల్గొ న్నారు. డొక్కా సీతమ్మ తల్లి స్మార్ట్ కిచెన్‌ను సందర్శించారు. మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లికార్జున, జిల్లా అధికార ప్రతినిధి, శ్రీనివాసులు, రాష్ట్ర, జిల్లా, క్లస్టర్, యూనిట్, బూత్, ఇన్‌ఛార్జిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాక్ అసెంబ్లీకి హిమకుంట్ల విద్యార్థిని

**ప్రజాశక్తి - సింహాద్రిపురం**



నాగ వైష్ణవి

పులివెందుల నియో జవర్గ స్థాయి మాక్ అసెంబ్లీకి హిమ కుంట్ల విద్యార్థిని నాగ వైష్ణవి ఎంపికై నట్లు ఎంఇఒలు ఖాదర్ బాషా, శారద తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ నియోజవర్గ స్థాయిలో నిర్వహించిన పోటీలో 9వ తరగతి విద్యార్థిని ఎంపికైందన్నారు. ఈనెల 26న విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నిర్వహించనున్న మాక్ అసెంబ్లీకి పులివెందుల నియోజకవర్గానికి ఈ విద్యార్థిని ప్రాతినిధ్యం వహిం చబోతుందన్నారు. ఈ విద్యార్థి ఎంపిక పట్ల పాఠశాల గౌరవ సలహాదారుడు పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పాఠశాల హెచ్ ఎం కృష్ణవేణి, ఉపాధ్యాయులు, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ అర వింద్ హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో నాగ వైష్ణవి మరిం త ఉన్నతస్థాయిలో రాణించాలని వారు ఆకాంక్షించారు.